# DD9 వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం 20-02-2026


## కోమటిపల్లి స్మశానవాటిక దుస్థితి



- పవిత్ర స్మశానవాటిక చెత్త కుప్పలతో నిండిపోవడం కలకలం
- మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో డంపింగ్ యార్డ్‌గా మారిన ప్రాంగణం

6

ములుగు జిల్లా, మంగపేట మండలం, కోమటిపల్లి గ్రామంగ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు కోమటిపల్లి గ్రామ స్మశానవాటికలో నెలకొన్న దయనీయ పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. గ్రామ ప్రజల ఆఖరి సంస్కారాల కోసం కేటాయించిన పవిత్ర స్థలం ప్రస్తుతం చెత్తాచెదారం, మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు ముక్కలతో నిండిపోయి డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది.

# ఆటలొద్దు.. తాటతీస్తా

## కోడిపందాలపై ఖాకీ కన్నెర్ర




డిడి 9 వార్త వెంకటాపురం

యువతను నిర్వీర్యం చేసే, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ రోడ్డున పడేసే జూద క్రీడలను నియంత్రించే దిశగా వెంకటాపురం పోలీస్ దృష్టి పెట్టింది. ములుగు జిల్లాలోని నూగురు వెంకటాపురం మండలంలో చాప కింద నీరులా కొనసాగుతున్న పేకాట కోడిపందాల నియంత్రణకై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. దొడ్డిదారుల్లో అడ్డగోలుగా డబ్బులు సంపాదించాలని లక్ష్యంతో యువకులు రాజకీయ ప్రముఖులు పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారు జూద క్రీడలను ఎంపిక చేసుకొని అడ్డదారి వ్యవహారాలకు పాల్పడుతూ చట్టాలను ధిక్కరిస్తున్న నేపథ్యంలో పోలీసులు ఆ వ్యవహారాలపై నిఘా పెట్టారు

- పేకాటరాయుళ్లపై నిఘా
- జూదం జోలికి వెళ్తే జైలుకే
- అసాంఘిక కార్యకలాపాలపై ఎస్సై ఫోకస్
- క్రికెట్ బెట్టింగ్ పై పోలీస్ శాఖ దృష్టి పెట్టాలి
- జూద క్రీడలను నియంత్రణలో రాజీ పడొద్దు
- కుటుంబాలు విచ్ఛిన్నం కాకుండా పోలీసులే కాపాడాలి

2

### పదో తరగతి ఫలితాల్లో నిర్లక్ష్యం వహిస్తే

## కఠిన చర్యలు

- ఐటీడీఏ పీఓ బి. రాహుల్
- గిరిజన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి



8

### భద్రాచలంలో కార్పొరేట్ స్థాయిలో

## 'గిరి మాల్'

- రూ. 15 లక్షలతో అదనపు స్టోర్ రూమ్ నిర్మాణానికి భూమి పూజ
- ఐటీడీఏ పీవో రాహుల్‌ను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

9



## ఏజెన్సీ అడవుల్లో అలజడి..!!

- మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారని కూంబింగు,,
- యాక్షన్ టీమ్ మకాం వేశారనె సందేహాలు,,

3



యువతను నిర్వీర్యం చేసే, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ రోడ్డున పడేసే జూద క్రీడలను నియంత్రించే దిశగా వెంకటాపురం పోలీస్ దృష్టి పెట్టింది. ములుగు జిల్లాలోని నూగురు వెంకటాపురం మండలంలో చాప కింద నీరులా కొనసాగుతున్న పేకాట కోడిపందాల నియంత్రణకై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. దొడ్డిదారుల్లో అడ్డగోలుగా డబ్బులు సంపాదించాలని లక్ష్యంతో యువకులు రాజకీయ ప్రముఖులు పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న వారు జూద క్రీడలను ఎంపిక చేసుకొని అడ్డదారి వ్యవహారాలకు పాల్పడుతూ చట్టాలను ధిక్కరిస్తున్న నేపథ్యంలో పోలీసులు ఆ వ్యవహారాలపై నిఘా పెట్టారు




# ఆటలొద్దు.. తాటతీస్తా

## కోడిపందాలపై ఖాకీ కన్నెర్ర

- పేకాటరాయుళ్లపై నిఘా
- జూదం జోలికి వెళ్తే జైలుకే
- అసాంఘిక కార్యకలాపాలపై ఎస్సై ఫోకస్
- క్రికెట్ బెట్టింగ్ పై పోలీస్ శాఖ దృష్టి పెట్టాలి
- జూద క్రీడలను నియంత్రణలో రాజీ పడొద్దు
- కుటుంబాలు విచ్ఛిన్నం కాకుండా పోలీసులే కాపాడాలి

**డిడి 9 వార్త వెంకటాపురం**

వెంకటాపురం మండలంలో పేకాట కోడి పందాలు నిర్వహించే వారిపై ఆడే వారి పట్ల కఠిన వైఖరి అవలంబించే దిశగా పోలీస్ శాఖ అడుగులు వేస్తుంది. జూద క్రీడలను నియంత్రించే విషయంలో వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతి సీరియస్ గానే ఉన్నారు. మండలంలో పేకాట కోడిపందాల నిర్వహణ కేంద్రాలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇప్పటికే పేకాట కోడిపందాలకు వెళ్లే వారిని పిలిపించి ఎస్సై కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా జరిగింది. అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళితే సహించేది లేదంటూ హెచ్చరిస్తున్న ఎస్ఐ వాటిని నియంత్రించే దిశగా కూడా చర్యలకు ఉపక్రమిస్తున్నారు. మండలంలోని చొక్కాల పాలెం వి ఆర్ కె పురం నాయకులగూడెం పాత మరికా ల ప్రాంతాల్లో సాగుతున్న కోడిపందాల పై పోలీస్ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టి అందుకు అనుగుణంగా సమాచారాన్ని సేకరించి దాడులు నిర్వహిస్తున్నారు. జూద క్రీడలను నియంత్రణ విషయంలో వెంకటాపురం ఎస్సై ఇదే తరహాలో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు ముఖ్యంగా యువత పక్కదారి పట్టకుండా ఉండాలంటే పోలీస్ శాఖ కఠిన వైఖరిని






ప్రదర్శించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జూదల విషయంలో పోలీస్ శాఖ రాజీలేని విధులను నిర్వర్తించాలని అసాంఘిక కార్యకలాపాల్లో రాజకీయ ప్రముఖులు పుర ప్రముఖులు పాల్గొన్నా చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేయకుండా ఉంటేనే మండలంలో పేకాట కోడిపందాలు లాంటి క్రీడలు పూర్తిస్థాయిలో సద్దుమణికే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రస్తుతం టి20 వరల్డ్ కప్ నడుస్తుండడం రాబోయే రోజుల్లో మరిన్ని క్రికెట్ పోటీలు ఉన్న నేపథ్యంలో యువత బెట్టింగుల వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి ఇప్పటికే టి 20 వరల్డ్ కప్ కు సంబంధించి బెట్టింగ్ నడుస్తున్నట్లుగా సమాచారం దీనిపై కూడా వెంకటాపురం ఎస్ఐ సీరియస్ గా దృష్టి సారించి బెట్టింగ్ వ్యవహారాల జోలికి యువత వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న జూద క్రీడలపై ఎస్సై చివరి వరకు ఒత్తిళ్లకు లొంగకుండా వ్యవహరించాలని విజ్ఞప్తులు చేస్తున్నారు

### యువత పుర... ప్రముఖులే

వెంకటాపురం మండలంలో సాగుతున్న పేకాట కోడిపందాలు లాంటి కార్యకలాపాలకు యువత పుర ప్రముఖులు రాజకీయ పెద్దలు దాసోహమవుతున్నారు. గోదావరి గడ్డ పైన మిర్చి తోటల మాటున పుర ప్రముఖుల నేతృత్వంలో పేకాట శిబిరాలు నిర్వహించబడుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి ఈ శిబిరాలకు స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుండి పేకాటరాయిళ్లు వచ్చి హాజరవుతున్నట్లు సమాచారం.. దీనిపై కూడా వెంకటాపురం ఎస్ఐ ప్రత్యేకంగా దృష్టారించి పేకాట కోడిపందాలు లేని మండలం గా వెంకటాపురంను నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏజెన్సీ అడవుల్లో అలజడి..!!

- మావొయిస్టు అగ్రనేతలు ఉన్నారని కూంబింగు,,
- యాక్షన్ టీమ్ మకాం వేశారనె సందేహలు,,
- పస్రా,,తాడ్వాయిక్రాస్ ,బీరెల్లి-రంగాపురంలో కూంబింగ్,,,
- చిన్నబోయినపల్లి,,హైవేరోడ్డు పై వాహనాలు సోదాలు,,
- ఏజెన్సీకి వచ్చిన ఎవరా అగ్రనేతలు,,,



**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 19**

ఏజెన్సి అడవుల్లో అలజడి మొదలైంది మావొయిస్టు అగ్రనేతలు మకాంవేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, 2,,3 రోజులుగా పోలీసులు ప్రదానర హదారులు వాహనాలు తనిఖీలు చేపట్టారు,,చాలారోజులకు మావొయస్తులు అడవుల్లోకీ ప్రవేశించారనె సమాచారం తొలవడంతొ రాష్ట పోలీసు బాస్ గ్రేహౌండ్స్ బలగాలు ఏజెన్సీ అడవులను చుట్టు ముట్టాయి పస్రా,,తాడ్వాయి,,ములుగు మేడారం,,నార్లాపురం, పోలీసులు ఇప్పటికే అష్టదిగ్బందం చేశాయి,,అడవులలో చెట్టుకొకరు,,పుట్టకొకరు దిగారు,,అసలాగ్రనేత ఎవరు ఇటెందుకు వచ్చినట్లు? అనేకోణంలొ గాలిస్తున్నారు,,పోలీసుల అనుమానం అంతా బడేదామొదర్ అలియాస్ చొక్కారావు పైనె సందేహలు వ్యక్తంచేస్తున్నారు, ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాల్వపెల్లి స్వగ్రామం అయినందున చాలా సంవత్సరాల కాలంగా రాకుండా ఉండెను, తల్లిబత్కవ్వ కూడా వద్దాప్యంలొ ఉంది 100 ఉంటుంది ఇగనొ,,ఇప్పడొ అనేవిధంగా ఉంది గత ఏడాదిలో కడసారి చూసిపో కొడుకా దామొదరా అని పిలుపునిచ్చింది అయినప్పటికి రాలేదు దామోదర్ వచ్చాడని సోషల్ మీడియ కోడై సందేహలను వ్యక్తంచేయడం వైరల్ అవుతుంది పుకార్లు సికార్లు కావడం ములుగుజిల్లా అంతటా పాకింది నిశబ్దంగా ఉన్నటువంటి ఏజెన్సీ గ్రామాలు అన్నలుమళ్లీ వచ్చారనె సరికి మళ్లీ ఏ ఆపదముంచక వచ్చిందొ అనె అనుమానాలు వస్తున్నాయి జిల్లా అంతట ఉలిక్కిపడ్డది,ఒకవైపున అన్నలు,వచ్చారని మరొకవైపుల పోలీసులు మొహరించడం అడవుల్లొ అలజడి మొదలైంది ఇదిలా ఉండా మహముత్తారంలొ ఎదురుకాల్పులను సోషల్ మిడియలొ వదంతులు లేసి వైరల్ అయ్యాయి,,

# ముస్లిం సోదరి, సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు : సింగపురం ఇందిరా గారు

**జనగామ ఫిబ్రవరి 19(డిడి 9 వార్త )**



పేదలకు దానధర్మాలు చేస్తూ, ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగడం రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశమని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ *శ్రీమతి సింగపురం ఇందిరా * అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా స్టేషన్ ఘనపూర్, తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదరి, సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరుల దీక్షలు పవిత్రంగా సాగాలని ఆకాంక్షించారు. దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నిత్యం ఉపవాస దీక్షలు చేస్తారని పేర్కొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇబ్రహీంపూర్ లో జయంతి వేడుకలు

**జనగామ ఫిబ్రవరి 19 (డిడి 9 వార్త)**

చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. వీరులలో వీరుడు, ధైర్యసాహసాల ప్రతీక, హైందవ సామ్రాజ్య స్థాపకుడు అయిన శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అదే విందంగా గ్రామంలో బైకు ర్యాలీ నిర్వహించరు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోకల వెంకన్న ఉపసర్పంచ్ చింత నరేష్ మేడి పల్లి నరేష్ నూనె మల్లేష్ ఇంగోలా మల్లేష్ మోర్తాల మహేందర్ బషీపెల్లి హేమందర్ ఇంగోలా మల్లేష్ ఇంగోలా విక్రమ్ గుజ్జుల హరీష్ దొరగొల్ల రవి యువత మరియు మహిళలు పాల్గొని శివాజీ మహారాజ్ గారి జీవిత విశేషాలను స్మరించుకున్నారు.

"ధర్మ రక్షణే నా లక్ష్యం" అనే మహోన్నత సిద్ధాంతంతో ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మహానుభావునికి స్మరించుకున్నారు



# పసరలో నూతన శివాలయ నిర్మాణానికి శ్రీకారం...

- పసర, సర్పంచ్ భూక్య సుమలత



**గోవిందరావుపేట, ఫిబ్రవరి 19 (డి డి 9 వార్త)**

పసర గ్రామపంచాయతీ పరిధిలో నూతన శివాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు ఈ నెల 22,ఆదివారం ఉదయం 10.30 గంటలకు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించనున్నట్లు సర్పంచ్, భూక్య సుమలత తెలిపారు. ఈ సమావేశంలో శివాలయ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించి, నూతన శివాలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచే శివాలయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సుమలత సక్రు నాయక్ మాట్లాడుతూ, పసర గ్రామంలోని శివభక్తులు, దాతలు, గ్రామ పెద్దలు మరియు ఆసక్తి గల ప్రజలు తప్పనిసరిగా సమావేశానికి హాజరై కమిటీ ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# శివాజీ జయంతి వేడుకలు – రామగుండంలో యువత బైక్ ర్యాలీ

- **శివాజీ యూత్, శివాజీ యువత ఆధ్వర్యంలో నిర్వహణ. ప్రారంభించిన బీజేపీ ఇంచార్జీ కందుల సంధ్యారాణి**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 19 (డిడి9 వార్త):**

శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ యూత్, శివాజీ యువత ఆధ్వర్యంలో రామగుండంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుల సంధ్యారాణి హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..., కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడైన శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. మరాఠా యోధుడిగా, భరతమాత కన్న ముద్దుబిడ్డగా చరిత్రలో నిలిచిన శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ పోరాట వీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ర్యాలీ రామగుండం రామాలయం నుంచి ప్రారంభమై ఎన్‌టీపీసీ ప్రాంతం, లక్ష్మీనగర్ చౌరస్తా మీదుగా జీఎం కాలనీలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు ఉత్సాహభరితంగా సాగింది. అనంతరం నాయకులు, యువత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

కందుల సంధ్యారాణి యువతకు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశసేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సాయి చిన్ను, సాయి గౌడ్, లక్కీ, బబ్లూ, కార్తీక్, రిషి, ఆకాష్, రోహిత్ సాయి, చరణ్, సన్ని, వికాస్, గని, బాబు, విభూ, హర్ష, లడ్డు, రోహిత్, ఆకాష్, చింటూ, నందకిషోర్, విన్ని, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.







# రామప్ప దేవాలయం ను సందర్శించిన ఫారెస్ట్ అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను గురువారం తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న 41 మంది ఫారెస్ట్ అధికారులు డిసిఎఫ్ వో గంగారెడ్డి ఆధ్వర్యంలో రామప్ప దేవాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గౌడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం వారు రామప్ప చెరువుతో పాటు పాలంపేట గ్రామ శివారులోని కేన్ మొక్కలను సందర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలిస్ లు శ్రీనివాస్, బద్రు, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.




## నగర అభివృద్ధికి తొలి అడుగు

- **నూతన మేయర్‌గా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మహంకాళి స్వామి**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 19 (డిడి9 వార్త):**

రామగుండం నగర నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామి గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేయర్‌కు అభినందనలు తెలియజేశారు. రామగుండం నగర అభివృద్ధికి పాలకవర్గానికి జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందించాలని మేయర్ కోరారు. అనంతరం, రామగుండం నూతన మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో, మేయర్ మహంకాళి స్వామి రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూల మొక్కను బహుకరించారు. పోలీస్ కమిషనర్ మేయర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ నగర శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



## రాష్ట్ర స్థాయి సి ఎం కప్ (ఫుట్ బాల్) కు ఎన్నికైన కూనవరం గ్రామపంచాయతీ విద్యార్థులు..

- **క్రీడాకారులను సన్మానించి మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన మూడవ వార్డు మెంబర్ మిడిదొడ్ల. లోకేష్.**

**మణుగూరు. ఫిబ్రవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం. ఇటీవల జరిగిన సిఎం కప్ ఫుట్ బాల్ అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయి సిఎం కప్ కు ఎన్నికైన కూనవరం గ్రామ పంచాయతీకి చెందిన విద్యార్థులు ఎస్ డి. గౌస్ పాషా, కె.త్రినాథ్, హెచ్. చరణ్ తేజ లను కూనవరం గ్రామ పంచాయతీ మూడవ వార్డు మెంబర్ మిడిదొడ్ల. లోకేష్ ఘనంగా సన్మానించి,భవిష్యత్తు లో మరిన్ని విజయాలను అందుకొని గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి అభినందనలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాంబే కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సభ్యులు రమేష్,కృష్ణ, మురళి, ఆర్ ఎమ్ పి వెంకటేశ్వరరావు,శంకర్,యాకుబ్, మధు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు , సీనియర్ ఫుట్ బాల్ క్రీడాకారుడు శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరె సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 20:**

ఈరోజు స్థానిక పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని లోని జీఎం ఆఫీస్ మూల మలుపు వద్ద ఉన్న శివాజీ విగ్రహం దగ్గర ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములో ఛత్రపతి శివాజీ మహారాజ్ 397 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం మేయర్ మహంకాళి స్వామి హాజరై ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ.... శివాజీ అందరివాడని కానీ కొంత మంది కొందరివాడిగా చిత్రీకరిస్తున్నారని తెలిపారు అదేవిధంగా శివాజీ పరమత సహనం పాటించేవాడని అన్ని మతాలను, కులాలను సమానంగా గౌరవించేవాడని అన్నారు తన సైన్యములో ముస్లిములకు ప్రత్యేక స్థానం కల్పించి అన్ని మతాలు సమానమని చాటాడు మండల అధ్యక్షుడు మోహన్ రావు, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సమ్మారావు, మరియు వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు కుల



సంఘ సభ్యులు చంద్రమోహన్, మీనేష్, రాజేశ్వర్ రావు, వీరన్న, వెంకటేశ్వర్లు, సాయిరాం, శ్యామ్ రావు, మోహనరావు లింగరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ మరియు ఎమ్మెల్యేని సన్మానించిన లీగల్ సెల్ కన్వీనర్ మేడారం సాయి చందు

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 20:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటి ఎస్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పి సి సి లీగల్ సెల్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది మేడారం సాయి చందు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్యను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పిసిసి లీగల్ సెల్ కన్వీనర్, హై కోర్ట్ బార్ అసోసియేషన్ కల్చరల్ కమిటీ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది మేడారం సాయి చందు మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అత్యధిక స్థానాలను గెలిపించుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పై నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించడం జరిగింది. దీనిలో భాగంగానే రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, నూతనంగా ఎన్నికైనటువంటి మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్యను శాలువాలతో సన్మానించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి లీగల్ సెల్ కన్వీనర్, హైకోర్టు బార్ అసోసియేషన్ కమిటీ సాంస్కృతిక కల్చరల్ సెక్రెటరీ, హైకోర్టు న్యాయవాది మేడారం సాయి చందు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి లీగల్ సెల్ కన్వీనర్,



నాంపల్లి హైకోర్టు బార అసోసియేషన్ సాంస్కృతిక కల్చరల్ సెక్రెటరీ, హైకోర్టు న్యాయవాది మేడారం సాయి చందు, తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణ గ్రామంలో బీఆర్ఎస్‌కు షాక్ 8వ వార్డ్ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరిక

**జనగామ ఫిబ్రవరి 19 (డిడి 9 వార్త )**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామంలో బీఆర్ఎస్ చెందిన 8వ వార్డ్ సభ్యుడు తుడి అనిల్ జనగామ జిల్లా గ్రంధాలయ చెర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపఅధ్యక్షలు లింగాల జగదీష్ చెందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు కోళ్ల రవి గౌడ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఈ చేరికతో పార్టీకి గ్రామంలో మరింత బలం చేకూరిందని, రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ఇ కార్యక్రమం



లో గోల్లూరి బిక్షపతి, బర్మా ప్రభాకర్, తిప్పరపు రవీందర్, బాలరాజు తుడి విజయ సుదర్శన్ వీరాస్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ములుగు మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తేదీ:19022026 నాడు ములుగు మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచన మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు హాజరై మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా ని మరియు కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొంది నేడు బాధ్యతలు చేపడుతున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపి నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే విధంగా అందరూ కలిసి ములుగును వెలిగించాలని మంత్రి సీతక్క ఇప్పటికే ములుగు పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేశారని మరింత అభివృద్ధి చేసుకునే విధంగా సహకరించి పనులను చేసుకోవాలని మరొకసారి వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,చైర్మన్లు, డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మేయర్ ని సన్మానించినతెలంగాణ గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షులు, అంతార్గం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్

**డిడి9వార్త /పెద్దపల్లి ఫిబ్రవరి 20:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతార్గం తహసీల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ రామగుండం మేయర్ మహంకాళి స్వామి ని కలిసి శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, అంతర్గం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ రామగుండం మేయర్ గా ఎనికైనా మహంకాళి స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మున్సిపల్, మండలలు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు,ప్రభుత్వ అధికారులకు కూడ మండలల అభివృద్ధి కి ప్రభుత్వం నుండి మీ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరటం జరిగింది.దీనిలో



భాగంగానే నూతనంగా ఎన్నికైనటువంటి మేయర్ మహంకాళి స్వామి ని శాలువ, పూల బొక్యాతో సన్మానిచడం జరిగిందని అంతర్గాం తహసీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## రామానుజవరం–కొత్త మల్లేపల్లి గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **వంతెన నిర్మాణ పనులను నాణ్యతతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశం.**

**మణుగూరు. ఫిబ్రవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని రామానుజవరం నుండి కొత్త మల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో వాగుపై సుమారు ₹ 2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న వంతెన పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన ఆయన, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, వంతెన బలంగా మరియు దీర్ఘకాలం నిలిచేలా నిర్మించాలని సూచించారు.వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వంతెన ఎంతో కీలకమని పేర్కొంటూ, నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అధికారులు పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, గుండగాని నాగేశ్వరావు, తమ్మిశెట్టి సాంబశివ రావు, సాదిని సీతయ్య, కృష్ణరావు, కేతినేని రాజేష్, రాసాల నాగరాజు పాల్గొన్నారు.

## జాతిపిత ఒక్కరే ఉన్నారు ఆయనే మహాత్మా గాంధీ కడియం శ్రీహరి

**జనగామ ఫిబ్రవరి 19 (డిడి 9వార్త ) బ్యూరో**

ఎం చేసాడని జాతిపిత అని చెప్పుకుంటున్నారు.....

*అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారు

*2014 ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని...? ఇప్పుడు ఎన్ని ఉన్నాయో ప్రజల ముందు పెట్టాలి *

*ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయాలు చేస్తారు

*మీ అహంకారంలో, మాట తీరులో మార్పు రాలేదు కాబట్టే ప్రజలు మీకు ఓటు వేయడం లేదు

*స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తాం

ప్రజల నుండి రూపాయి ఆశించకుండా పని చేయాలి....

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కల్వకుంట్ల కుటుంబం పై తీవ్ర స్థాయిలో విమర్శించారు.

జఫర్ గడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మరియు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఫర్ గడ్ మండలానికి చెందిన 15మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 15లక్షల 01వెయ్యి, 740రూపాయల విలువగల చెక్కులను మరియు స్టేషన్ ఘనపూర్ మండలా




నికి సంబంధించిన 28మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 28లక్షల 03వేల 248రూపాయల విలువగల చెక్కులను మొత్తం 43మంది లబ్ధిదారులకు 43లక్షల 04వేల 988రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు.

అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారం వాళ్ళ జన్మ హక్కుగా, కల్వకుంట్ల కుటుంబ హక్కుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా విపరీతమైన ధోరణితో నీచమైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సభ్యత సంస్కారం లేకుండా స్థాయిని మరిచి విమర్శలు చేయడం మంచిది కాదని అందుకే ప్రజలు ఓటు రూపంలో తిప్పికొట్టారని అన్నారు. ప్రజలు వాళ్ళ మాటలను పట్టించుకోవడం లేదు అనడానికి మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని వెల్లడించారు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలకు ప్రజలు బిఆర్ఎస్ కు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రాలేదని ఏద్దేవా చేశారు.

కేసీఆర్ ను తెలంగాణ జాతిపిత అనడానికి బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలని అన్నారు. తెలంగాణకు ఎం చేశాడని జాతిపిత అంటున్నారని ప్రశ్నించారు. దేశానికైనా, రాష్ట్రానికైనా ఉన్నది ఒకరే జాతిపిత ఆయనే మహాత్మా గాంధీ గారని తెలిపారు. కేసీఆర్ ఒక్కడి వల్లే తెలంగాణ రాలేదని ఎంతో మంది ప్రజలు, విద్యార్థులు, యువకులు, మేధావుల ఉద్యమ ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, అక్రమాలకు పాల్పడి వందల ఎకరాల భూములు, వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. 2014కు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇన్ని ఆస్తులు మీరు కష్టపడి చెమటోడ్చి సంపాదించారా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వాళ్ళ అయ్యా సొత్తులా మాట్లాడుతున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ కేసులలో ఇరుక్కున్నారని వాళ్ళు కేసులలో ఇరుక్కుంటే తెలంగాణనే అవమానిస్తున్నారని మాట్లాడుతున్నారని అన్నారు. ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని రాజకీయాలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో, మున్సిపల్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 50శాతానికి పైగా ఓట్లు సాధించి, 70శాతానికి పైగా స్థానాలలో విజయం సాధించామని తెలిపారు. ప్రజలలో కాంగ్రెస్ పార్టీపైన, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పైన నమ్మకం ఏంటో ఈ గెలుపుతో రుజువు అయిందని తెలిపారు. ప్రజలు అందించిన ఈ గెలుపుతో మా బాధ్యత పెరిగిందని అన్నారు. అవినీతి రహిత, పారదర్శక అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే రెండు ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల నుండి రూపాయి ఆశించకుండా పని చేయాలని అన్నారు. మనందరం కలిసి అవినీతిరహిత, అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం గ్రూప్ సభ్యులు చేయూత

- **చిన్నారి వైద్యానికి 43,000/- వేలు ఆర్థిక సాయం**
- **ఎస్ఐ రామకృష్ణ చేతల మీదుగా పాప తల్లిదండ్రులకు అందజేత**

**భద్రాచలంఫిబ్రవరి 19 డిడి9 వార్త:**

పట్టణానికి చెందిన వెలిశాల అభిలాష్, స్రవంతి లకు "నిత్య శ్రీ" అనే మూడు (3) సంవత్సరాల పాప ఉంది. పాప పుట్టిన మూడవ నెల నుండి తలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుంది. అభిలాష్ గోదావరి కరకట్ట వద్ద ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నాడు. అద్దె ఇంట్లో ఉంటూ అవస్థలు పడుతూ పాపకు వైద్యం చేపిస్తున్నాడు. ఈ విషయం తెలిసిన సమాచారం గ్రూప్ అడ్మిన్ (ఆంధ్రప్రభ జర్నలిస్ట్) రాజా కిరణ్ సభ్యుల సహకారంతో 43,000/ వేల నగదును, గురువారం స్థానిక కిరణ్ ఫ్లెక్స్ షాప్ వద్ద పట్టణ ఎస్ఐ రామకృష్ణ గారి చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ... 2018 నుంచి గ్రూప్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తున్న గ్రూప్ సభ్యులకు , అడ్మిన్ రాజా కిరణ్ కొనియాడారు. ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని చిన్నారి



పేద పిల్లలకు అండగా నిలవాలని ఆయన సూచించారు. చిన్నారి పాప వైద్యానికి సహకరించిన సమాచారం గ్రూప్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, మీసాల గోపి, నాగరాజు, ప్రసాద్ పులి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**బోనకల్,ఫిబ్రవరి19,(డీడీ9 వార్త):**

తాటి చెట్టుపై నుండి కిందపడిన గీత కార్మికుడు తీవ్ర గాయాల పాలయ్యారు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని ఆల్లపాడు గ్రామంలో నివాసం ఉంటున్న మరీదు మంగయ్య (50) గీతాకార్మికుడు గురువారం ఎప్పటిలాగే తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తున మోకు తెగి జారి పడడంతో అతని చేతులకు తీవ్ర గాయాలయ్యాయని తోటి గీతా కార్మికులు తెలిపారు.అక్కడే ఉన్న తోటి కార్మికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన హాస్పిటల్ కి తరలించారు.ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు.








# కోమటిపల్లి స్మశానవాటిక దుస్థితి

- పవిత్ర స్మశానవాటిక చెత్త కుప్పలతో నిండిపోవడం కలకలం
- మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో డంపింగ్ యార్డ్‌గా మారిన ప్రాంగణం
- దుర్వాసనతో అంత్యక్రియలకు వచ్చే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు
- పొదలు పెరిగి పాములు, పురుగుల సంచారం పెరిగిందని గ్రామస్థుల ఆందోళన
- పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదని పంచాయతీ సెక్రటరీపై ఆరోపణలు
- ఎంపీడీవో నిర్లక్ష్యం సమస్య పరిష్కారంలో స్పష్టమైన ఆలస్యం
- పరిశుభ్రత నిధుల వినియోగంపై గ్రామంలో చర్చలు, అనుమానాలు
- స్మశానవాటిక పర్యవేక్షణలో పూర్తిస్థాయి వైఫల్యం
- తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్న హెచ్చరిక
- బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల గట్టి డిమాండ్
- కోమటిపల్లి స్మశానవాటికలో చెత్త రాజ్యం అధికారుల మొండి వైఖరిపై గ్రామస్థుల ఘాటైన హెచ్చరిక

**మంగపేట ఫిబ్రవరి 19డిడి9 వార్త**

ములుగు జిల్లా, మంగపేట మండలం, కోమటిపల్లి గ్రామం గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు కోమటిపల్లి గ్రామ స్మశానవాటికలో నెలకొన్న దయనీయ పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. గ్రామ ప్రజల ఆఖరి సంస్కారాల కోసం కేటాయించిన పవిత్ర స్థలం ప్రస్తుతం చెత్తాచెదారం, మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు ముక్కలతో నిండిపోయి డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబాలు కన్నీటి మధ్యలోనే దుర్వాసన, చెత్త కుప్పల మధ్య కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశానవాటిక చుట్టూ పెరిగిన పొదలు, పేరుకుపోయిన చెత్త కారణంగా పాములు, విషపురుగులు సంచరిస్తున్నాయని వారు చెబుతున్నారు. గాజు సీసాలు పగిలి ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ సెక్రటరీ వాసం సంతోష్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్థిర చర్యలు తీసుకోలేదని పేర్కొంటున్నారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శిస్తున్నారు. అలాగే మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయానికి ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం దొరకలేదని గ్రామ ప్రజలు చెబుతున్నారు. స్మశానవాటిక నిర్వహణలో ఈ విధమైన నిర్లక్ష్యం గ్రామ గౌరవాన్ని దెబ్బతీస్తోందని పెద్దలు అంటున్నారు. పరిశుభ్రత నిధులు ఎలా వినియోగిస్తున్నారన్న ప్రశ్న కూడా గ్రామంలో చర్చనీయాంశమైంది. వెంటనే చెత్త తొలగింపు చర్యలు చేపట్టి, క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ బలోపేతం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు గ్రామస్థుల ఘాటైన హెచ్చరిక: ఇకనైనా తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, ప్రజా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామ ప్రజలు గట్టిగా హెచ్చరిస్తున్నారు. బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని నిర్లక్ష్యానికి ముగింపు పలకాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్మశానవాటిక శుభ్రత కేవలం పరిపాలనా బాధ్యత మాత్రమే కాదు అది గ్రామ సంస్కృతి, గౌరవానికి ప్రతీక. అధికారుల స్పందన కోసం కోమటిపల్లి గ్రామం ఎదురుచూస్తోంది.





## చెస్ ఛాంపియన్ చిన్నారి బండారి సాత్విక ని అభినందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి ఫిబ్రవరి 19(డిడి 9 వార్త )**

దేవరుప్పుల మండలం కేంద్రంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బండారి సాత్విక D/o రాములు జనగామ జిల్లా చెస్ ఛాంపియన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా చిన్నారిని అభినంధించి ఆశీర్వధించి చదరంగమనే క్రీడ ఆడేవాళ్ళ మైండ్ ని రిలాక్స్ చేసి చురుగ్గా పనిచేసేందుకు శక్తినిస్తుంది అని, రానున్న రోజులలో,ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వధించినారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్, పెద్దమడూరు సర్పంచ్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మారుమూల గిరిజన విద్యార్థినులకు 'నీతి ఆయోగ్' ప్రోత్సాహం

- 54 మంది విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ
- కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చొరవతో అద్భుత ఫలితం
- డాక్యుమెంటరీకి ఉత్తమ పురస్కారం.. ఆ నిధులతోనే సైకిళ్లు
- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్



**దుమ్ముగూడెం/భద్రాచలం, ఫిబ్రవరి 19 (డిడి9 వార్త):**

రవాణా సౌకర్యం లేని మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి, పట్టుదలతో చదివి ఉన్నత ఫలితాలు సాధిస్తున్న విద్యార్థినులకు నీతి ఆయోగ్ నిధుల రూపంలో అండ లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ప్రత్యేక శ్రద్ధతో నీతి ఆయోగ్ అవార్డు నిధుల నుండి మంజూరైన సైకిళ్లను గురువారం దుమ్ముగూడెం మండలం నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పంపిణీ చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్ కలిసి 54 మంది బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు.

**కలెక్టర్ సంకల్పం - నీతి ఆయోగ్ ప్రశంస:**

ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థినుల విద్యాభివృద్ధికి కలెక్టర్ చేసిన కృషిని వివరించారు. గిరిజన విద్యార్థినులు పడుతున్న శ్రమను, వారి విజయాలను వివరిస్తూ కలెక్టర్ ఒక అద్భుతమైన డాక్యుమెంటరీని రూపొందించి నీతి ఆయోగ్ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. "యూజ్ కేస్ ఛాలెంజ్" కార్యక్రమంలో ఈ వీడియోకు ఉత్తమ పురస్కారంతో పాటు రూ. 3 లక్షల నగదు బహుమతి లభించింది. ఆ నిధులను విద్యార్థినులకే ఉపయోగించాలనే గొప్ప ఉద్దేశంతో నర్సాపురం, పర్ణశాల హైస్కూల్ విద్యార్థినులకు ఈ సైకిళ్లు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు.

**చదువుతోనే ఉన్నత శిఖరాలు:**

ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థినులు కష్టపడి చదువుతూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ ఫలితాలు సాధ్యమవుతున్నాయని, ప్రభుత్వం కూడా విద్యకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థినులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని మరింత గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు, నవనీత్, ఎంపీడీఓ వివేక్, ఎంఈఓ సున్నం సమ్మయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి, ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికురాలి కుటుంబాన్ని

# పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలోని గోవిందరావు పేట మండల కేంద్రంలో గల చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న అనిరెడ్డి మణెమ్మ ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరమార్శించి ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో శ్రమకోర్చి పనిచేస్తున్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరపున ఏఐటీయూసీ యూనియన్ ఎన్నో పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలిచింది. గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండానే కాలయాపన జరపడం జరిగింది కావున ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం అయినా మధ్యాహ్న భోజన కార్మికులను మరియు అనిరెడ్డి మణెమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల ములుగు జిల్లా అధ్యక్షురాలు సామ రమా లక్ష్మి మరియు సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి వడి సారయ్య మరియు తదితరులు తదితర సంఘాలకు చెందిన నాయకులు కార్మికులు తదితరులు జరిగింది.



# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ (రామప్ప) ఘంటారావమ్ మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని మెయిన్ రోడ్డు సర్కిల్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసిన అనంతరం మిఠాయిలు పంచారు .ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు అజయ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత జాతి గర్వకారణమని,ఆయన చూపిన ధైర్యం,పరాక్రమం,దేశభక్తి ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం మండల కేంద్రంలో కాషాయం జెండా పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామడిశెట్టి సుగుణ,శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు ,యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రూ 6,75,000 ల విలువ గల సి ఎం ఆర్ ఎఫ్

# చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పాయం..

- **ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.**

**మణుగూరు. ఫిబ్రవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) నందు గురువారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన చెక్కులను మొత్తం 15 మంది లబ్ధిదారులకు సుమారు ₹6 లక్షల 75 వేల రూపాయలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అత్యవసర వైద్య అవసరాలు మరియు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి,మరియు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**మహాదేవపూర్ ఫిబ్రవరి 19 ( డిడి 9 వార్త )**

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులు ఎంపిక అయినట్టు పిడి పూర్ణిమ తెలిపారు. ఈనెల 20 నుంచి 23 వరకు రంగారెడ్డి లో జరిగే

ఖో ఖో పోటీల్లో పెద్ది స్నేహ, ఎండి అరుషియా, మధులత లు, గచ్చిబౌలి హైదరాబాద్ లో జరిగే హ్యాండ్ బాల్ పోటీల్లో దనసరి పవిత్ర ,కోడి శిరీషలు, వాలీబాల్ లో కుడుముల అనిత లు పాల్గొననున్నారని ఆమె తెలిపారు. మండల నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన క్రీడాకారులందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి అభినందించారు, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మన మహాదేవపూర్ మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వీరిని ఉపాధ్యాయులు సరిత ,మధు ,సుధారాణి ,సరితా దేవి, ఓలిపాషా, శ్రీనివాస్ ,వీరేశం ,వసుధ ప్రియా ,సమ్మయ్య, రజిత , ప్రసూన ,షాహిదా, లీల రాణి , దీపిక, ఆంజనేయులు, అజ్మత్ పాష , అనూష లతో పాటు గ్రామస్తులు తల్లి తండ్రులు, క్రీడాభిమానులు, అభినందించారు.





# మేయర్ ను సత్కరించిన టిడిపి నాయకులు

**డిడి9వార్త /రామగుండం ఫిబ్రవరి 20:**

రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రామగుండం మేయర్ మహంకాళి స్వామి ని, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య ని తెలుగుదేశం పార్టీ తరపున వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ... మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా రామగుండం అభివృద్ధికి వారు రామగుండం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తారని తెలుగు దేశం పార్టీ పక్షాన ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో నిమ్మకాయ ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షులు, కొండి శ్రీనివాస్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, నరెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, కుసి నర్మద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, మాటేటి లక్ష్మి టిఎన్టియుసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, రామగిరి రాజేశ్వరి కార్పొరేషన్ మాజీ కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు.



# రింగ్ రోడ్ సెంటర్‌లో రూ 90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే జారే

**అశ్వరావుపేట:ఫిబ్రవరి19(డిడి 9వార్త)**

అశ్వారావుపేట మండల కేంద్రంలో రింగ్ రోడ్ సెంటర్ వద్ద గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ రింగ్ రోడ్ సెంటర్‌లో తరచుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత వాహనదారులు వ్యాపారులు స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని పేర్కొన్నారు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను నాన్యతగా చేపడుతున్నామని మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు తుమ్మా రాంబాబు గారు ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు గారు మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ గారు వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ గారు మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష గడువు తేదీ పెంపు



**చర్ల, ఫిబ్రవరి 19 (డిడి9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల(ఈఎంఆర్ఎస్)లో ప్రవేశం పొందడానికి తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఈఎస్) నిర్వహించే ప్రవేశ పరీక్ష 202627 విద్యా సంవత్సరానికి గాను గడువు తేదీని ఫిబ్రవరి 20 నుండి ఫిబ్రవరి 25 వరకు పొడిగించడం జరిగిందని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, చర్ల ప్రిన్సిపల్ వందన. బి. దాస్ తెలియజేశారు. ఈ మేరకు ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు. ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులకు 90 శాతం సీట్లు కేటాయించబడతాయని, 1013 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు తమ కుటుంబ వార్షిక ఆదాయం ఒకటిన్నర లక్షల లోపు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఈఎంఆర్ఎస్,చర్ల పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- **గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం**
- **ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ హవీలా**




**భద్రాచలం, ఫిబ్రవరి 19 డిడి9 వార్త**

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ హవీలా పేర్కొన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సెమినార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హవీలా మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత 14 ఏళ్లుగా భద్రాచలం పట్టణంలో వేల సంఖ్యలో మొక్కలు నాటి, పట్టణాన్ని పచ్చదనంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. వారి సేవలు ఎంతో ప్రశంసనీయమని హర్షం వ్యక్తం చేశారు.

**చట్టాలపై అవగాహన అవసరం:**

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది పామరాజు తిరుమలరావు విద్యార్థులకు పర్యావరణ మరియు అటవీ చట్టాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ప్రకృతిని కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం చేసిన వారమవుతామని హెచ్చరించారు. అనంతరం గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టె లలిత మాట్లాడుతూ.. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు, పర్యావరణ వేత్త గోళ్ళ భూపతిరావు, డాక్టర్ పి. విజయరావు, రామరాజు, లెక్చరర్లు సుధాకర్, శ్రీనివాస్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణకు ఫాగింగ్

- **పాల్గొన్నగ్రామ సర్పంచ్ మంద కరుణ**

**బోనకల్,ఫిబ్రవరి 19,(డిడి9 వార్త):**

మండల పరిధిలో గోవిందాపురం ఎల్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ సర్పంచి మంద కరుణ, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ముమ్మరంగా ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు,ఈ సందర్భంగా సర్పంచ్ మంద కరుణ, మాట్లాడుతూ గ్రామ ప్రజలు చుట్టు ఉన్న పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా గ్రామంలో వీధి వీధికి ఫాగింగ్ చేయించడం జరుగుతుందన్నారు, ప్రజలు వ్యాధుల భారిన పడకుండా దోమల నివారణ చర్యలను చేపట్టమన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే మురళి,తమ్మారపు లక్ష్మణ్, కళ్యాణపు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయితీ గుమస్తా హెచ్చు బాసు, ఏసుపోగు ప్రకాశం, దేగల లాజర్, మంద వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని చంద్రమోహన్ దంపతులకు వినాయకపురం గ్రామస్తుల ఘన సంఘీభావం

- **బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ పలకరింపు**



**అశ్వారావుపేట:ఫిబ్రవరి 19(డిడి 9వార్త)**

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం స్థానిక రాజకీయాల్లో ఆత్మీయ పలకరింపులు వెల్లివిరుస్తున్నాయి. ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజా సేవలో నిరంతరం ముందుండే కాసాని చంద్రమోహన్ రావు మరియు పద్మ దంపతులను వినాయకపురం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ముఖ్య నేత బిర్రం వెంకటేశ్వరరావు నాయకత్వంలో వినాయకపురం గ్రామానికి చెందిన పెద్దలు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాసాని నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు కాసాని దంపతులకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ ప్రజల పట్ల వారు చూపే సేవా దృక్పథం ఎంతో గొప్పదని గ్రామస్తులు ఈ సందర్భంగా కొనియాడారు.

పదవులు ఉన్నా లేకపోయినా తామంతా కాసాని కుటుంబానికి వెన్నంటే ఉంటామని మరియు భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు ధైర్యం చెప్పారు. నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకత్వం అశ్వారావుపేటకు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ భేటీలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. తమను కలిసి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కాసాని చంద్రమోహన్ రావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంగపేట మండల కేంద్రంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మంగపేట, ఫిబ్రవరి 19డీడీ 9వార్త**

దేశభక్తి స్ఫూర్తిని చాటే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో విశేష స్పందన పొందింది.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కార్యక్రమ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు మరియు పరిపాలనా నైపుణ్యం గురించి వివరించారు. విదేశీ ఆక్రమణల మధ్యలో స్వరాజ్య స్థాపన లక్ష్యంగా ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. యువత శివాజీ జీవితం నుండి ప్రేరణ పొంది సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ సలహాదారులు మయూరి నరేష్ మాట్లాడుతూ, 1630లో మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించిన శివాజీ, చిన్ననాటి నుంచే స్వరాజ్య స్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, ప్రజల రక్షణ కోసం కట్టుదిట్టమైన పరిపాలన అమలు చేశారని చెప్పారు. మహిళల గౌరవం, రైతుల సంక్షేమం మరియు ధార్మిక సహనానికి ప్రాధాన్యత ఇచ్చిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- **గిరిజన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **ఉదయం, రాత్రి వేళల్లో తప్పనిసరిగా స్టడీ అవర్స్**
- **హెచ్ఎంలు, వార్డెన్లతో పీఓ సమీక్షా సమావేశం**



**భద్రాచలం, ఫిబ్రవరి 19 (డిడి9 వార్త)**

పదో తరగతి పరీక్షల్లో గిరిజన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించే హెచ్ఎంలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ హెచ్చరించారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో హెచ్ఎంలు, వార్డెన్లతో పదో తరగతి పరీక్షల కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

**చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ**

ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉదయం, రాత్రి వేళల్లో తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టు టీచర్లు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, వారు పరీక్షలకు భయం లేకుండా హాజరయ్యేలా ధైర్యం చెప్పాలన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షల అనంతరం పేపర్ కరెక్షన్‌లో విద్యార్థులు చేసే తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్దేలా చూడాలని సూచించారు.

**సెలవులపై ఆంక్షలు.. రాత్రి వేళల్లో తనిఖీలు**

పరీక్షల దృష్ట్యా హెచ్ఎంలు, వార్డెన్లు, టీచర్లు ఎవరూ సెలవులు పెట్టకూడదని, అత్యవసరమైతే పై అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఏటీడీవోలు తమ పరిధిలోని పాఠశాలలను రాత్రి వేళల్లో సందర్శించి, స్టడీ అవర్స్ నిర్వహణను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏ పాఠశాలలోనైతే తక్కువ గ్రేడ్ వస్తుందో, ఆ పాఠశాల బాధ్యులపై చర్యలు ఉంటాయని పీఓ హెచ్చరించారు.

**మార్చి మొదటి వారంలో ప్రతిభా పరీక్షలు**

విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు మార్చి మొదటి వారంలో ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తామని, ప్రతి పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులను సిద్ధం చేయాలని పీఓ తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి పైచదువులకు అవసరమైన మెటీరియల్‌ను ఐటీడీఏ తరపున అందిస్తామన్నారు. జీపీఎస్ పాఠశాలల్లో 'ఉద్దీపకం' వర్క్ బుక్ ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడిందని, వారికి కూడా పరీక్షలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు.

**వసతుల కల్పనపై నిఘా**

పాఠశాలల్లో ఫర్నిచర్, ఇతర వస్తువుల కొనుగోలుకు ఇప్పటికే నిధులు విడుదల చేశామని, వాటి వినియోగాన్ని కాంప్లెక్స్ హెచ్ఎంలు పర్యవేక్షించాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాఠశాలల మరమ్మతు పనులను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే నిధులు విడుదల చేస్తామని పీఓ స్పష్టం చేశారు. విద్యార్థులకు ఆహారం, తాగునీరు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండాకాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

ఈ సమావేశంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డీడీ అశోక్, ఈఈ మధుకర్, స్పెషల్ ఆఫీసర్లు ఉదయ్ కుమార్, వేణు, లక్ష్మీనారాయణ, హరికృష్ణ, ఏసీఎంఓలు రాములు, రమేష్, ఏటీడీవోలు భారతీదేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంలో కార్పొరేట్ స్థాయిలో 'గిరి మాల్'

- **రూ. 15 లక్షలతో అదనపు స్టోర్ రూమ్ నిర్మాణానికి భూమి పూజ**
- **ఐటీడీఏ పీవో రాహుల్‌ను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, ఫిబ్రవరి 19 (డిడి9 వార్త)**

గిరిజన ప్రాంతాల్లో లభించే స్వచ్ఛమైన అటవీ ఉత్పత్తులను, ఆరోగ్యాన్నిచ్చే చిరుధాన్యాలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా భద్రాచలం ఐటీడీఏ వినూత్న అడుగులు వేస్తోంది. పట్టణంలోని గిరి బజార్ ప్రాంగణంలో కార్పొరేట్ మాల్స్‌కు దీటుగా త్వరలో ఏర్పాటు చేయనున్న 'గిరి మాల్' కోసం రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు స్టోర్ రూమ్‌కు గురువారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భూమి పూజ చేశారు. ఐటీడీఏ పీవో బి. రాహుల్ మరియు అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.

అడవి తల్లి ఫలాలు.. ఇక అందరికీ దరి!

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన గ్రామాల్లో లభించే ఇప్పపువ్వు, కరక్కాయలు, వివిధ రకాల తృణధాన్యాలు దళారీల పాలు కాకుండా, గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఈ మాల్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. గిరిజన మహిళా గ్రూపులు స్వయంగా తయారు చేసే సబ్బులు, షాంపూలు, పచ్చళ్లు వంటి వస్తువులకు ఈ మాల్ ద్వారా మంచి మార్కెటింగ్ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసేందుకు ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియంకు ప్రధాని మోదీ రూ. కోటి మంజూరు చేయడం గర్వకారణమని, ఇందుకు కృషి చేసిన పీవో రాహుల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**శ్రీరామనవమి నాటికి ప్రారంభం: పీవో రాహుల్**

ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ.. గిరిజన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న గిరి బజార్‌ను పూర్తిస్థాయి హంగులతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని, శ్రీరామనవమి పండుగ నాటికి గిరి మాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ప్రజలందరూ ఈ మాల్‌ను సందర్శించి, కల్తీ లేని స్వచ్ఛమైన వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా గిరిజనుల జీవనోపాధికి తోడ్పడాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్, సర్పంచ్ పూణెం కృష్ణ, డీటీఆర్వో లక్ష్మీనారాయణ, హెచ్ఎన్‌టీసీ ఉదయ్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, ఈఈ మధుకర్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, జీసీసీ మేనేజర్ జయరాజ్ మరియు ఇతర ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈరన్న గుట్ట క్రషర్ అనుమతులురద్దు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 19 (డిడి 9 వార్త )**

రఘునాథపల్లి మండలంలోని కోమళ్ల గ్రామంలో ఉన్న ఈరన్న గుట్ట క్రషర్ అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు ఆ గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పూర్తి విచారణ జరిపి నివేదికను అందజేయాలని జిల్లా మైనింగ్ శాఖ ఏడీ విజయ్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం కోమళ్ల గ్రామ సర్పంచ్ వల్లాల అశోక్, మాజీ సర్పంచ్ బొల్లపల్లి మంజుల మధుసూదన్ మాట్లాడుతూ.. క్రషర్ నిర్వాహకులు కోమల్ల గ్రామ గత పాలక వర్గానికి తెలియకుండా, కనీసం



గ్రామసభ తీర్మానం లేకుండా 2023 సంవత్సరంలో నాటి తహసిల్దార్ నుంచి అక్రమంగా 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' (ఎన్ఓసీ)ను పొంది ప్రస్తుతం ఈరన్న గుట్ట వద్ద పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత తహసీల్దార్ జారీ చేసిన 'ఎన్వోసీ' తేదీ కన్నా ముందుగానే నాటి సర్పంచ్ బొల్లపల్లి మంజుల నేతృత్వంలోని పాలకవర్గం 17 జూన్ 2019 న గ్రామ పరిధిలో ఉన్న పొట్టి గుట్ట, ఈరన్న గుట్టపై గ్రానైట్ క్వారీ, క్రషర్ కు సంబంధించి ఎలాంటి త్రవ్వకాలు జరపొద్దని గ్రామ సభలో తీర్మానం కూడా చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా క్రషర్ నిర్వాకులకు అక్రమంగా జారీ చేసిన ఎన్వోసీని వెంటనే రద్దు చేయడంతో పాటు గ్రామ పాలక వర్గానికి తెలియకుండా దాన్ని జారీ చేసిన గత తహసిల్దార్ పై శాఖ పరమైన విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నర్రా అశోక్, వార్డ్ మెంబర్లు నీల సంపత్, వెలిశాల లావణ్య, బంద మహేశ్వరి, బండి ప్రేమ్ కుమార్, కొరిపెల్లి శ్రీనివాసరెడ్డి, బంద ప్రవీణ్ తాళ్లపల్లి కుమారస్వామి, కన్నారపు ప్రభాకర్, బొల్లపల్లి అశోక్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠువ్యాధి సోకిన వ్యక్తులకు మానవ హక్కులు కల్పించాలి

- **జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి డా ప్రదీప్తా కుమార్ నాయక్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి19):::**

కుష్ఠువ్యాధి సోకిన వ్యక్తులకు సంబందించిన మానవ హక్కులు వారికి అందుతున్న సేవలు,వివిధ ప్రభుత్వ పథకాల తనిఖీలో భాగంగా రంగా రెడ్డి జిల్లాలో పర్యటిస్తున్న, జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధి డా ప్రదీప్తా కుమార్ నాయక్ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బాలాపూర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,లేమూరులలో పర్యటించారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి తన పర్యటన ఉద్దేశాన్ని,కుష్ఠు వ్యాధి సోకిన వారిపట్ల ప్రేమతో,సానుభూతితో వ్యవహరించవలసిన అవసరాన్ని, వారి మానవ హక్కుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.కుష్ఠు వ్యాధి సోకిన వ్యక్తులను స్వయంగా కలిసి, వారితో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన కుష్ఠు వ్యాధి గ్రస్థులకు చెందిన రికార్డులను తనిఖీ చేసి అవసరం అయిన సూచనలు చేశారు.డా ప్రదీప్తా కుమార్ నాయక్ వెంట,రాష్ట్ర లెప్రసి అధికారి,డా. జాన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా లలితా దేవి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ( లెప్రసి ) డా.,పాపా రావు, కందుకూరు ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డా.,గీతా,వైద్యాధికారులు డా. బాలమణి,డా.,స్వరూప,జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచన,పారా మెడికల్ అధికారులు,సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు...







# జనగామలో కొత్తగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ ను శాలువా తో సత్కరించిన యాదవ సంఘం కులస్తులు

**జనగామ ఫిబ్రవరి19(డిడి9) వార్త**

జనగామ లో కొత్తగా ఎన్నికైన చైర్మన్ కడకంచి బాలమణి,వైస్ చైర్మన్ బూష పర్వతాలు కౌన్సిలర్ మామిడాల రజిత రాజు లను శాలువా పూలబొకే లతో సత్కరిచిన యాదవ సంఘం కులస్తులు నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేస్తానని అన్నివేళలో అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఐనా త్వరగా పరిష్కారం చేస్తానని నామీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపిన చైర్మెన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అలాగే వైస్ చైర్మెన్ బూష పర్వతాలు మాట్లాడుతూ అందరి సహకారంతో గెలిచి వైస్ చైర్మెన్ అయ్యాను ఇప్పుడు నేను అందరికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో కానుగంటి ముత్తయ్య యాదవ్, పోతర్ల వినోద్ బాబు, ఆవుల భాస్కర్, ఆవుల శ్రీనివాస్, కూకట్ల కాశినాథ్, గంగుల మల్లయ్య, కూకట్ల ఉప్పలయ్య, శారజీ బాబు,రాపోతుల అశోక్ కూకట్ల శ్రీకాంత్, కానుగంటి మధు, కానుగంటి సందీప్, పోతర్ల చరణ్, రాపోతుల ఆంజనేయులు, బండి రాజు, పోతర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు




# ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా సదస్సు

**మధిర,ఫిబ్రవరి19,(డీడీ9 వార్త):**

కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ వ్యవసాయ శాఖ వారిచే ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు మల్లవరం గ్రామం మల్లవరం క్లస్టర్ మధిర మండలంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఏడిఏ ఎస్ విజయ్ చంద్ర (మధిర) మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో భూమి చాలా నిస్సారంగా అయిపోయిందని, ఇప్పటికైనా రైతులు మేల్కొని ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని నీటి నిలువలు,మట్టి నాణ్యత మెరుగుపడుతుందని ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని పంటకు మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. వైరా కేవీకే శాస్త్రవేత్త అయిన ఫణి శ్రీ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు ,వర్మీ కంపోస్ట్, గోమూత్రం , పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం, దశపర్ణిక అస్త్రం, నీమస్త్రం, అగ్ని అస్త్రం ఆధారిత శీఘ్రకర కాలు వాడాలని చెప్పినారు. ఒకేసారి మొత్తంగా ప్రకృతి వ్యవసాయం చేయడం కష్టమని చిన్న చిన్నగా మొదలు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయి దీక్షిత్, గ్రామ సర్పంచ్ లక్ష్మి ఉపేందర్,ఏఈఓ లు జిష్ణు,గురుమూర్తి రైతు సోదరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అధికారులను కలిసిన నూతన మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు

**జనగామ ఫిబ్రవరి19(డిడి9) వార్త**

జనగామఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే *కొమ్మూరి_ప్రతాప్ రెడ్డి సూచన మేరకు గౌరవ జిల్లా కలెక్టర్ *రిజ్వాన్ బాషా షేక్ గారిని, అదనపు కలెక్టర్ శ్రీ పింకేష్ కుమార్ గారిని, గౌరవ డిసిపి రాజమహేంద్ర నాయక్ గారిని మరియు జనగామ ఆర్డీవో శ్రీ గోపిరామ్ గార్లను మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మరియు వివిధ వార్డ్ కౌన్సిలర్లు రామగళ్ళ విజయ్, నీరటి రజిని ,వంగ ఉమా ,అండాలు ,దోర్నాల అనిత, పాముకుంట్ల ప్రసాద్ చెంచారపు కరుణాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనసి క్రాంతి, రంగరాజు ప్రవీణ్,దోర్నాల వెంకటేశ్వర్లు ,వంగ యుగంధర్, కడమంచి రమేష్ ,వాసు, సురేష్ రెడ్డి,రాజు,మహేష్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## జనగామ అమ్మ క్యాంటీన్

**జనగామ ఫిబ్రవరి19(డిడి9) వార్త**

జనగామఈరోజు గుర్రపు షణ్ముఖ ప్రియ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గుర్రపు అనిల్ కుమార్ స్వప్న బిట్ల భానుప్రియ బిట్ల అరుంధతి ఏలా హరినాథ్ రాపోలు రవి నూనె ముంతల రాజశేఖర్ సాన బోయిన లక్ష్మణ్ జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు *

*ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న షణ్ముఖ ప్రియా కు వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అమ్మ ఫౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతి స్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు

ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్,, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్ ఎండి అఫ్రోజ్, చిన్న , కొయ్యడ విశ్వ,, బ్లెస్సి తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన సందర్భంగా శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం

- **సేవా దృక్పథంతో చేసే ఇలాంటి కార్యక్రమాలు పలువురికి ఆదర్శం**
- **బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ**



**బోనకల్,ఫిబ్రవరి19,(డీడీ9 వార్త):**
బోనకల్ మండల కేంద్రంలోని పెద్ది బోయిన నవీన్,వెంకటరమణ దంపతుల కుమారుడు తేజస్ మొదటి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని శాంతి నిలయంలో బాలికలకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు రుచికరమైన భోజనం వడ్డించి, వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం తేజస్ అమ్మమ్మ తాతయ్యలు గంగుల నాగేశ్వరరావు నాగమణి స్థానికులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ సేవా దృక్పథంతో చేసే ఇలాంటి పుట్టినరోజు వంటి ప్రత్యేక కార్యక్రమాలు సమాజానికి మంచి సందేశమని తెలిపారు.శాంతి నిలయంలో బాలికలకు అన్నదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని తేజస్సుకు ఆశీస్సులు అందజేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గూగులోతు నాగేశ్వరరావు,వీరపనేని అప్పారావు, తేలూరి రమేష్,మొర్ల శ్రీను,గంగుల పుల్లయ్య,జరుపల శివకృష్ణ,షేక్ బాజీ,గద్దే కృష్ణయ్య పాల్గొన్నారు.


# జాగీర్‌లో డ్రైనేజీ లీకేజీ సమస్యకు పరిష్కారం

- **డిడి 9 వార్తకు స్పందన**

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 19(డిడి 9వార్త**
సర్కిల్ పరిధిలోని భీజాపూర్ రహదారి బండ్లగూడా కూడలి ట్రాఫిక్ సిగ్నల్స్ సమీపంలో ఉన్న ఓ షాపింగ్ మాల్ డ్రైనేజీ పైపులు పొంగిపొర్లి మురుగు నీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుర్వాసనతో వాహనదారులు, పాదచారులు, విద్యార్థులు అసౌకర్యానికి గురావుతున్నాయాజమాన్యం పట్టించుకోవడం లేదని డిడి 9 వార్త పత్రికలో గురువారం కథనం రావడంతో అధికారులు స్పందించారు.

దింతో వెంటనే సర్కిల్ అధికారులు చర్యలు చేపట్టి మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా మరమ్మతులు చేశారు.ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచి శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని మాల్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. సమస్యను ప్రచురించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లి వేగంగా పరిష్కరించే విధంగా కృషి చేసిన డిడి 9 వార్త పత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.





DD9 వార్త
www.dd9vaartha.in
19 Feb 2026 - Page 1
రోడ్డు పై మురుగు-కంపు కొడుతున్న
దారి
• పట్టించుకోని యంత్రాంగం
• క్లియర్ చేయాలని చెప్పిన పెడ చెవిన పెడుతున్న యాజమాన్యం
8

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం...

# ప్రజా పాలనకు లభించిన గౌరవం

**మధిర,ఫిబ్రవరి19,(డీడీ9 వార్త):**
మధిర మున్సిపల్ చైర్ పర్సన్ గా సామినేని సుజాత రామనాథం,వైస్ చైర్మన్ గా కోనా ధని కుమార్,పాలకవర్గ సభ్యులు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు,మధిర పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .ఈ సందర్భంగా కొలువుదీరిన నూతన పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలతొ సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.మధిర అభివృద్ధికి చైర్మన్,ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ప్రజా పాలనకు లభించిన గౌరవమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వర రావు,నిడమానూరు వంశీకృష్ణ,పారుపల్లి విజయ్,దుంప వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**21 వార్డుల్లో కాంగ్రెస్ కుటమి గెలుపు సంచలనం**

మధిర మున్సిపాలిటీలో 22 వార్డులకి ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి 21 స్థానాల్లో గెలుపొంది సంచలనం నమోదు చేసింది.కాగా ఈనెల 16న జరిగిన చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గా సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ గా కోన ధని కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోక అదే రోజు సుజాతధని కుమార్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.



# 40 ఎకరాల భూమి పంచకంపై విభేదాలు

- **హైకోర్టులో కొనసాగుతున్న ఆస్తి వివాదం**
- **భూమిలో అక్రమ ప్రవేశం జరిగిందని ఆరోపణ**

**దుమ్ముగూడెం,ఫిబ్రవరి 19,(డిడి9 వార్త):**

కుటుంబ ఆస్తి విషయంలో తనకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ ఒక మహిళ న్యాయం చేయాలని అధికారులను కోరారు. బాధితురాలు అయ్యప్ప రెడ్డి సూర్యావతి రామమణి తెలిపిన వివరాల ప్రకారం, తన భర్త అయ్యప్ప రెడ్డి ఆంజనేయ ప్రసాద్ కుటుంబానికి చెందిన సుమారు 40 ఎకరాల భూమిలో తనకు రావాల్సిన వాటా ఇవ్వకుండా కుటుంబ సభ్యుల మధ్య వివాదం కొనసాగుతోందన్నారు.

తన మామగారు అయ్యప్ప రెడ్డి నాగభూషణం ఆస్తిని కుటుంబ సభ్యుల సమక్షంలో పంచిపెట్టారని, ఆ సమయంలో వీలునామా కూడా రూపొందించారని ఆమె పేర్కొన్నారు. అనంతరం తన భర్త మరణించడంతో ఆస్తి విషయంలో విభేదాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.



తన మరిది అయ్యప్ప రెడ్డి అప్పాజీ మరియు వారి కుటుంబ సభ్యులు తాను చట్టబద్ధ వారసురాలు కాదని పేర్కొంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆస్తి వివాదం ప్రస్తుతం హైకోర్టులో విచారణలో ఉన్నదని తెలిపారు.

ఇటీవల తన స్వాధీనంలో ఉన్న భూమిలోకి కొంతమంది వ్యక్తులు ప్రవేశించి భూమిపై అధికారం సాధించే ప్రయత్నం చేశారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన పంచాయితీలో భూమి పంచకం విషయమై సూచనలు వచ్చినప్పటికీ అమలు కాలేదని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



**ఫిబ్రవరి 19 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకొని భారీ శివాజీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి చత్రపతి శివాజీ యూత్ సంఘం, మరియు స్థానిక శివాజీ అభిమానుల ఆధ్వర్యంలో శివాలయం గుడి నుండి ప్రధాన రోడ్డు మీదగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత జాతి గర్వ కారణమని, ఆయన చూపిన ధైర్యం, కార్యక్రమం, దేశభక్తి ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం కాషాయ జెండా పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో శివాజీ మహారాజ్ అభిమానులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 21వ రాష్ట్ర స్థాయి ఇంటర్ స్కూల్ షావోలిన్ మరియు వూషూ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్..

- **సత్తా చాటిన మణుగూరు, పినపాక కు చెందిన విద్యార్థులు.**
- **కుంగ్ ఫూ మాస్టర్ రఫీక్ పాషా కు వెల్లువెత్తిన అభినందనలు.**

**మణుగూరు. ఫిబ్రవరి 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు & వూషూ,షావోలిన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు 21వ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ షావోలిన్ మరియు వూషూ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ను హైదరాబాద్ మియాపూర్ లోని జయప్రకాష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో మణుగూరు మరియు పినపాక కు చెందిన విద్యార్థులు పథకాలను సాధించడంతో తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రతిభ కనబరచి ఈ విజయాలు సాధించడంలో కృషి చేసిన కుంగ్ ఫు మాస్టర్ రఫీక్ పాషా ను తల్లితండ్రులు పలువురు ఆహుతులు కొనియాడారు.

**ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన విద్యార్థుల వివరాలు..**

ఫామ్ విభాగంలో అండర్ 13లో ఎం .దివ్యశ్రీ(11), యస్.మన్విత(11), జె.హరిణి(12), ఎన్.దీక్షిత(11), ఎస్.తనయ్ (13) లు గోల్డ్ మెడల్ సాధించగా, వి.దీక్షిత్ (12),వై. యమున(11) బ్రొన్జ్ మెడల్స్ సాధించారు.




**అండర్ 10 లో గోల్డ్ మెడల్స్..**

టి.మోక్షిత్(9), బి.చేర్విక యాదవ్(8), కె.వేదేశ్ (10), జి. గుణ(8), ఆర్. చేతన్(9), ఐ.జస్వంత్(10), ఎస్. వరుణ్ తేజ్ (10),కె.యథేంద్ర(8), జి.సంజయ్(8),పి.నైత్విక్(8), డి.దుండినాథ్(10), పి.అరవింద్(7), ఎం. పవన్ నందన్(8). గోల్డ్ మెడల్ సాధించారు. ఇందుకు గానూ.. కుంగ్ ఫు మాస్టర్ రఫీక్ పాషా ను, మరియు జూనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ కె.ఫిరోజ్, ఎస్ కె. వహీద్ లను గ్రాండ్ మాస్టర్ పి. శ్రీనివాస్, మరియు విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ కు పూలమాల వేసి జయంతిని జరుపుకున్న రజక నాయకులు



**జనగామ ఫిబ్రవరి 19 (డిడి 9 వార్త ) బ్యూరో**

- **తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

తరగని స్ఫూర్తి నానాటికీ పెరుగుతున్న ఖ్యాతి హిందూ సమాజంపై ఎక్కడ దాడి జరిగినా నేనున్నానంటూ అభయం కల్పించిన వీరుడు వేసిన ప్రతి అడుగు హైందవ సమాజ ఔన్నత్యానికే అనేది సత్యం. వెన్ను చూపని ఆయన పోరాటంలో కుటుంబాన్ని కోల్పోయాడు. వారి త్యాగాలు హిందూ సమాజానికి సదా ఆదర్శం ఆయన గురువైన సమర్థ రామదాసు పరీక్షలో నెగ్గి గురు భక్తిని చాటుకున్న వీరుడు తల్లిపై అమితమైన ప్రేమ కలిగిన యుద్ధ వీరుడు అతడే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని 1922026 గురువారం మహబూబానగర్ జిల్లా కేంద్రం రాజేంద్ర నగర్ లోని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి జరుపుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్,పట్టణ అధ్యక్షులు దర్మపూర్ నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సిములు, కార్యవర్గ సభ్యులు రాంపూర్ యాదయ్య , తిరుమలేశ్ , రిపోర్టర్ లక్ష్మణ్ , తిరుపతయ్య మరియు రాజు తదితరులు పాల్గొన్నారు



# మంగపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**మంగపేట, ఫిబ్రవరి 19డీడీ 9వార్త**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మంగపేట మండలంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు “జై శివాజీ... జై భవాని” అంటూ నినాదాలు చేశారు. శివాజీ మహారాజ్ వీరత్వం, ధైర్యసాహసాలు, దేశభక్తి గుణాలను స్మరించుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైర్మన్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ యువతకు ఆదర్శప్రాయుడని, స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి దేశభక్తి, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు శివాజీ మహారాజ్ జీవిత విశేషాలపై ప్రసంగాలు చేసి, దేశభక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమం చివరగా అందరూ కలిసి శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి

**బోనకల్,ఫీబ్రవరి19,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కిలారు లక్ష్మి (46) గురువారం మధ్యాహ్నం తన స్వగృహంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిందని గ్రామస్తులు,స్థానికులు తెలిపారు.ఆమె మృతి పట్ల గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది.బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

